





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం 13 సెప్టెంబర్ 2025


## అవినీతి ఆరోపణల్లో
# వాస్తవం లేదు




**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ, సహాయ కమిషనర్ కార్యాలయంలో లోపించిన పారదర్శకత పేరుతో కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల్లో ఎటువంటి వాస్తవం లేదని, ఇటీవల ఆ శాఖ ముఖ్య కార్యాలయ అధికారుల విచారణలో తేటతెల్లమైనట్టు తెలిసింది. ముఖ్యంగా కార్యాలయ పర్యవేక్షణాధికారి వీ. శివరాజ్ పై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఈ బృందం జరిపిన విచారణలో స్పష్టమైనట్టు తెలిసింది. దేవాదాయ శాఖలోని వివిధ పథకాల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధూపదీప నైవేద్య పథకంలో దరఖాస్తుదారుల జాబితా మరియు అర్హుల జాబితాలను పారదర్శకంగా రూపొందించి వాటిని యధాతధంగా రాష్ట్ర కార్యాలయానికి పంపిన ట్టుగా సమాచారం. లబ్ధిదారుల ఎంపిక రాష్ట్ర కార్యాలయం నుండి జరుగుతుందని తెలియడంతో ఈ ప్రాంత ప్రజల అను మానాలకు, అభియోగాలకు తెరపడినట్లు అయింది.

## యువతి, యువకులకు
# ఉపాధి అవకాశాలు
## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. కోహీర్ మండల పరిధిలోని కవెలి గ్రామ శివారులో గల నిర్మించిన

మిగతా 2 లో..

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల
# పాత్ర కీలకం

**రాష్ట్ర మంత్రి సీ.దామోదర రాజనర్సింహ 126 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు**



**అందోల్ మేజర్ న్యూస్:**

సమాజ నిర్మాణంలో గురువు భాద్యత చాలా గొప్పదని, తల్లిదండ్రుల ఇద్దరి గుణములను కలిగిన వ్యక్తియే గురువు అన్న విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం అందోలు మండలం అల్మాయిపేట

మిగతా 2 లో..

## పేరుకే మున్సిపాలిటీ పారిశుద్ధ్య నిర్వహణపై
# నిర్లక్ష్య వైఖరి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

పేరుకే మున్సిపాలిటీ కానీ కనీస పారిశుద్ధ్య నిర్వహణ లేక సదాశివపేట పట్టణం మొత్తం దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నా మున్సిపాలిటీ సిబ్బందికి కనీసం శుభ్రం చేయాలనే ధ్యాస లేకుండా పోయింది. పట్టణ ప్రజలు మున్సిపాలిటీ సిబ్బందిపై తీవ్ర ఆగ్రహంతోఉన్నారు, తమ కాలనీల్లోని చెత్త చెదారం తీసివేయాలని కోరుతున్నారు. ఎక్కడ చూసినా చెత్తాచెదారం నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోంది, కాలనీల్లోని రోడ్లు మరియు బస్టాండ్ పరిసరాలు ఆహార వ్యర్థ్యాలతో చెత్తాచెదారంతో నిండిపోయి పందులకు కుక్కలకు ఆవాసంగా మారాయి. వర్షాకాలం కావడంతో నీరు నిలిచి పలు కాలనీల్లో దోమలు ప్రబలి విష జ్వరాలు అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు భయం వ్యక్తం చేస్తున్నారు. కానీ మున్సిపల్ అధికారులు సిబ్బంది కనీసం పట్టించుకోవడంలేదని సదాశివపేట పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు మొద్దు నిద్ర వీడి సదాశివపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి



2 లో..

## పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి



8 లో..

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



(మొదటి పేజీ తరువాయి..)

లక్ష్మిదేవి గార్డెన్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షుడు ఎ. మాణయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పలువురు ఉపాధ్యాయులు హెల్ కార్డు ప్రస్తావన తీసుకురాగా మంత్రి స్పందించారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి హెల్త్ కార్డు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అందోలు నియోజకవర్గంలో ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అద్భుతాలు జరుగుతాయని భావించాం కానీ జరగలేదని, తాను ఈ మాట రాజకీయంగా మాట్లాడడంలేదని, తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ప్రజాప్రభుత్వం సిద్ధం చేస్తుందన్నారు. మంచి చెడులను నేర్పుతూ సమాజ నిర్మాతలను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. ఏదైన వృత్తిలో ఫ్యాషన్ ఉండాలని ఫ్యాషన్ ఉంటేనే కమిట్‌మెంట్ వస్తుందన్నారు. గురువు ఉన్న ప్రదేశంలో అక్కడి సమాజ ప్రవర్తన తెలుస్తుందన్నారు. ఆసుపత్రికి వెళితే ప్రజలకు ఆర్థిక భారం కలగకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.విద్య, వైద్యం, నైపుణ్యం వంటివి అందించడం ద్వారా ఈ పోటి ప్రపంచంలో బ్రతుకగలుగుతారనే నమ్మకం కలిగించాలన్నారు. విద్య, వైద్యం రెండు శాఖలు ముఖ్యమైనవన్నారు.గతంలో 8 సంవత్సరాలు విద్యాశాఖ మంత్రిగా పనిచేయడం నా అదృష్టంగా బావిస్తున్నానన్నారు. నాకు ఇష్టమైన శాఖ విద్యాశాఖయన్నారు. రూ.450 కోట్లతో 165 ఎకరాల విస్తీర్ణంలో జెన్‌టీయూ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. నాకు నష్టం జరిగినా విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. 10 ఏళ్ల తర్వాత తాను నెలకొల్పిన విద్య సంస్థల విలువలు బయటకు వస్తాయన్నారు. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలు, మండలానికొక మోడల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఏర్పాటు చేశామన్నారు. సమాజానికి బాలికల చదువు చాలా ముఖ్యమని, అమ్మాయిలు చదివితేనే ఓ చెల్లిగా, భార్యగా , తల్లిగా కుటుంబానికి సంపూర్ణ భరోసా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో రూ.15 కోట్లతో బాలికల విద్యా సంస్థల్లో మౌళిక వసతులు కల్పించామన్నారు.

3,4 నెలల్లో విద్యా సంస్థల రూపు రేఖలు మారిపోతాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజనర్సింహా అంటే అందోల్ నుండి గుర్తింపు వచ్చిందని, అందుకే ఈ ప్రాంతానికి రుణపడి ఉంటానని అన్నారు. ఏ నాయకుడికైనా ఓటేస్తే రాబోయే 5ఏళ్లలో నాకుటుంబానికి , గ్రామానికి, సమాజానికి ప్రాంతానికి అభివృద్ధి ముడిపడి ఉందని గ్రహించి ఓటెయ్యాలన్నారు. ఓటు విలువ తెలిసిననాడే ప్రజా స్వామ్యం పటిష్టంగా ఉంటుందన్నారు.దారి చూపెట్టడం కాదు..దారి నిర్మించేవాడే నాయకుడుమనిషి సంఘజీవి అని అరిస్టాటిల్ చెప్పిన విషయాన్ని గుర్తు చేసారు.

తెలంగాణ వచ్చిన తర్వాత అద్భుతాలు జరుగుతాయనుకున్నాంమని జరుగలేదన్నారు. అంగన్‌వాడీ విద్య తర్వాత విద్యార్థులు డ్రాపౌట్స్ అవుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాద్యాయులుగా నాణ్యమైన విద్యను అందించి డ్రాపౌట్స్ తగ్గించాలన్నారు. అందుకు ప్రభుత్వం కృషి ఉంటుందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీ నిర్వహించామని, కోర్టు ద్వారా ఉత్తర్వులు పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు.

## యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు



(మొదటి పేజీ తరువాయి..)

భవనాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, %చీ×ునూవీ% డైరెక్టర్ వెంకటరమణ లు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్యూస్టూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ (%వా×ఎవీ%), కోహిర్ భవనం గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తొందరలోనే శుభ్రపరచి వినియోగంలోకి తీసుకరావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగునీరు, విద్యుత్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి భవనాన్ని విద్యా, శిక్షణా కేంద్రంగా మార్చాలని సూచించారు. భవనాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి స్కిల్ డెవలప్మెంట్ లో , హాస్పిటల్ మేనేజ్మెంట్, హెూటల్ మేనేజ్మెంట్, ప్రోగ్రాంలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. పూర్తి కాలం కోర్సులు కాకుండా, సర్టిఫికేషన్ , షార్ట్‌టర్మ్ కోర్సులు ప్రారంభించడం ద్వారా యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చున్నారు. ఈ భవనంలో హెూటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులు ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు, బేకరీ ఐటమ్ తయారీ శిక్షణ అందే విధంగా ప్రోగ్రాంలు ప్రారంభించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు రూపొందించాలని సూచించారు. ఈ సందర్శనలో %చీ×ునూవీ% డైరెక్టర్ వెంకటరమణ, ఈ డి ఎస్సి కార్పోరేషన్ రామాచారి, జిల్లా ఉపాదికలనాధికారి అనిల్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ తుల్జా నాయక్ జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి

## కౌడిపల్లి మండలంలో పర్యటనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి

**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు కళాశాలలో గుణాత్మక విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ అందించడం జరుగుతుందని, గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా ప్రజలందరికీ అవగాహన అవసరమని, కౌడిపల్లి మండలంలో ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ముందుగా మండలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు పరిశీలిస్తూ కాలం చెల్లిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదని మ్యాన్ ఫ్యాక్చర్ డేట్ తప్పనిసరిగా చూసుకోవాలని అప్పటిలోగా వాటిని వినియోగించాలన్నారు. అనంతరం స్కూల్ బిల్డింగ్ నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కౌడిపల్లి మండలం మూట్రాజ్ పల్లి గ్రామంలో ఇటీవలగ్యాస్ లీకేజీ ప్రమాదం బారిన పడిన ఇంటిని పరిశీలించారు. మహిళలు వంటలు చేసేటప్పుడు గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. రెగ్యులేటర్స్, గ్యాస్ పైప్స్ కాలం చెల్ల గానే ఎప్పటికప్పుడు మార్చుకుంటూ ఉండాలని, గ్యాస్ డెలివరీ బాయ్ దగ్గర గ్యాస్ బండను తీసుకున్నప్పుడు పరిశీలనగా చూసుకోవాలన్నారు. గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా అవగాహన చాలా అవసరమని సూచించారు. అనంతరం గ్రామ పరిసరాలను పరిశీలించి సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందన్న ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ శాఖ ద్వారా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టి దోమల లార్వాలను నిర్మూలించి ప్రజలకు విష జ్వరాలు సోకకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వాతావరణ ప్రతికూల ప్రభావంతో నిన్నటి నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న పురాతన ఆశ్రమ పాఠశాలల భవనాలు వర్షాల కారణంగా పడిపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అటువంటి వాటిని ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవడం నిమిత్తం క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ పంచాయతీరాజ్ టీజీ డబ్ల్యూ ఐ డి సి శాఖల సమన్వయంతో నివేదికలు తయారుచేసి అందజేస్తారన్నారు. శిథిలావస్థకు చేరుకుని పడిపోయే దశలో ఉన్న వాటిని వెంటనే పడగొట్టించి, చిన్నచిన్న బిల్డింగ్స్ లను మరమ్మత్తులు చేసి పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. పురాతన బిల్డింగులలో చదువుతున్న విద్యార్థులను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. కౌడిపల్లి లో ఆశ్రమ పాఠశాల బిల్డింగ్ పురాతన కట్టడాన్ని గుర్తించడం జరిగిందని సాధ్యమైనంత తొందరలో పడగొట్టించడం జరుగుతుందన్నారు. సంక్షేమ పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు రుచి-సుచితో కూడిన నాణ్యమైన మెనూ వేడివేడి ఆహార పదార్థాలు అందించడం జరుగుతుందన్నారు.మండల ప్రత్యేక అధికారుల ద్వారా అన్ని సంక్షేమ పాఠశాలలను ఆకస్మిక సందర్శన నిర్వహించి పాఠశాలల సమర్థ నిర్వహణకు ఉపాధ్యాయుల సమన్వయంతో తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన ఫోటోగ్రాఫర్లు....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలో పనిచేస్తున్న ఫోటోగ్రాఫర్స్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని. కోరుతూ మద్దూరు తహసిల్దార్ ఏజి రహీం, కు మద్దూరు ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సిద్ధిపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు దొంతుల శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో ఎన్నో ఏళ్ల నుండి ఫోటోగ్రాఫర్లుగా పని చేస్తున్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కు మండల కేంద్రంలో కమ్యూనిటీ భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. ప్రభుత్వం వెంటనే ఫోటోగ్రాఫర్ల సమస్యలను దృష్టిలో పెట్టుకొని మద్దూరు మండల కేంద్రంలో కమ్యూనిటీ భవనానికి స్థలాన్ని కేటాయించాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ మద్దూరు మండల గౌరవ అధ్యక్షులు కొరిగింజ బాలేష్, గొట్టే పరమేశ్వర్, బూరుగు శంకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు దాసు మహేందర్, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల శ్రీకాంత్, కోశాధికారి జగ్గని దయాకర్, ఫోటోగ్రాఫర్ల కార్యవర్గ సభ్యులు షాదుల్లా,పాకాల కిరణ్ కుమార్,రోహిత్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్కరణ సభను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో



**చేర్యాల:**
తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 16న బైరాన్ పల్లి అమరవీరుల సంస్కరణ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున చేర్యాల మండలం చుంచనకోట గ్రామంలో బైరాన్ పల్లి అమరవీరుల సంస్కరణ సభ ను జయప్రదం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ ప్రచార కార్యక్రమములో కొంగరి వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి నుండి తెలంగాణ ప్రజల విముక్తి కోసం నైజాం రజాకార్ల ,దొరల, జమీందారుల ఆగడాల ను ఎదిరించే క్రమంలో బైరాన్ పల్లి గ్రామస్తులు నాడు వీరోచితంగా పోరాడి ఆశువులు బాసి అమరులైన 96 మంది అమరవీరుల కు జోహార్లు అర్పించే కర్తవ్యం లో సిపిఎం పార్టీ కార్యకర్తలు ముందుండాలని నాడు ఆశువులు బాసిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో నేడు పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని, బైరాన్ పల్లి లో జరిగే ఈ సంస్మరన సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు హాజరవుతున్నారని చేర్యాల గాంధీ సెంటర్ నుండి బైరాన్ పల్లి వరకు బైక్ ర్యాలీ చేర్యాల పట్టణం, చేర్యాల మండలం, కొమురవెల్లి మండలం సిపిఎం కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజాసంఘాల సభ్యులు వేల సంఖ్యలో పాల్గొని బైకు ర్యాలీనీ, బైరాన్ పల్లి సంస్మరణ సభను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, పార్టీ చుంచనకోట గ్రామ శాఖ కార్యదర్శి పండుగ యాదగిరి, బాలరాజు, యశ మైన నాగయ్య, వడ్లకొండ సత్తయ్య, గుడ్ల సదానందం, తరిగొప్పుల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లాను కలిసిన బిఆర్ఎస్ నాయకులు....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



బిఆర్ఎస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ జన్మదిన సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి లను కలిసి తమ ఆశీర్వాదం పొందారు. మండల అధ్యక్షుని జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి లు మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్ కు శాలువా కప్పి స్వీట్ తినిపించి ఆశీర్వదించారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మలిపెద్ది మల్లేశం,దూల్మిట్ట మండల అధ్యక్షులు మంద యాదగిరి, మాజీ సర్పంచ్ లు పుట్ట వెంకటరమణారెడ్డి, ఊట్ల రవీందర్ రెడ్డి, జీడి కంటి సుదర్శన్, మాజీ ఎంపిటిసి సుందరగిరి పరుశరాములు, మండల నాయకులు బొల్లు చంద్రమౌళి, మేక మహేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

## కృతజ్ఞతలు తెలిపిన రైతులు

**అక్బర్ పేట/ భూంపల్లి, మేజర్ న్యూస్**

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని అల్మాస్పూర్ గ్రామ రైతువేదిక వద్ద వ్యవసాయ శాఖ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్వహించిన యూరియా బస్తాల పంపిణీ ప్రశాంతంగా ముగిసినట్లు ఏ ఈ ఓ లోహిత్ తెలిపారు. అల్మాస్పూర్ రైతువేదికకు కేటాయించినటువంటి యూరియాను ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు అందజేసినటువంటి వ్యవసాయ శాఖ అధికారులకు మరియు అక్బర్పేట్ భూంపల్లి పోలీసు శాఖకు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులకు వీరారెడ్డి పల్లి, జంగపల్లి , అల్మాస్పూర్ రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై హరికృష్ణ , ఏ ఈ ఓ సాయికుమార్ , పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి ప్రథమ వర్ధంతి.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి హాజరై ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణించిన సంవత్సర కాలంలో జాతీయస్థాయి రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులలో తను లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి షఫీ, మండల కమిటీ సభ్యులు బెజాడి మల్లారెడ్డి, అల్ల రమేష్, నాయకులు సాయిలు, ప్రభాకర్, యాదగిరి, ఇస్సాక్, మల్లయ్య, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్ ఆవిష్కరణ.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

హైదరాబాద్ నార్సింగ్ ఓం కన్వెన్షన్ హాల్ లో ఫోటో టెక్ వారి ఆధ్వర్యంలో ఈనెల 19. 20 . 21 తేదీలలో ఫోటో ఎక్స్పో నిర్వహిస్తున్నారు. మద్దూరు మండల కేంద్రంలో సిద్దిపేట ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దొంతుల శ్రీకాంత్, ఆధ్వర్యంలో మద్దూరు తహసిల్దార్ ఏజీ రహీం ,ఎస్సై షేక్ మహబూబ్, చేతుల మీదుగా ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ మద్దూరు మండల గౌరవ అధ్యక్షులు కొరిగింజ బాలేష్, గొట్టే పరమేశ్వర్, బూరుగు శంకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు దాసు మహేందర్, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల శ్రీకాంత్, కోశాధికారి జగ్గని దయాకర్, ఫోటోగ్రాఫర్ల కార్యవర్గ సభ్యులు షాదుల్లా,పాకాల కిరణ్ కుమార్,రోహిత్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కనకయ్య మృతి

**కొండపాక మేజర్ న్యూస్**



మండల పరిధిలోని రవీంద్ర నగర్ గ్రామపంచాయతీకి చెందిన మాజీ వార్డు సభ్యులు నలగాం కనకయ్య విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఇంటిలో టీవీ రాకపోవడంతో బంగ్లా పైకి ఎక్కి డిష్ వైర్లు చెక్ చేస్తుండగా విద్యుత్ షాక్కు తగిలి అక్కడికి అక్కడే మృతి చెందినట్లు మృతుని భార్య తెలిపారు విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మృతునికుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు మృతుడు కనకయ్య ఉదయం 6 గంటలకు టీవీ పెట్టరా రాకపోవడంతో బంగ్లా పైకి ఎక్కి డిష్ వైరును పరిశీలిస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్ వైర్ తో షాక్ తగిలి పడిపోవడంతో భార్య పైకి ఎక్కి చూసేసరికి ఎడమ చేతి బొటనవేలికి కరెంటు తీగలు తాగడంతో వెంటనే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు అక్కడి వైద్యులు అతనిని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపినట్లు మృతునిభార్య తెలిపారు ఆమె పిర్యాదు మేరకు కూకట్పల్లి పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ...



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

మండల పరిధిలోని చిన్న కిస్టాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు(90) వివిధ కుల సంఘాలు నాయకులు,ఎస్ఐ శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి,ఇతరుల దాతల సహకారంతో శుక్రవారం క్రీడా దుస్తులు,టై బెల్టులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు బాధ్యతగా తీసుకొని సహాయక సహకారాలు అందిస్తామని అన్నారు. స్కూల్లో విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ పాఠశాలకు ఏదైనా అవసరాలు ఉంటే తప్పకుండా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యార్థుల క్రీడా దుస్తులు అందజేసిన దాతలకు ఘనంగా శాలువతో ఉపాధ్యాయ బృందం సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీఈవో శ్రీ రంగనాథ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, బండి అశోక్,పంజాల ప్రశాంత్ గౌడ్,సుధారాణి వెంకటేశం రేఖ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి

**మద్దూర్/మేజర్ న్యూస్....**



ఉమ్మడి మద్దూరు మండలం వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న మారెళ్ళ లక్ష్మారెడ్డి తల్లి మారెళ్ళ బాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం తమ నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ మాజీ ప్రధాన కార్యదర్శి మారెళ్ళ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కామిడి రమేష్ రెడ్డి, జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ముస్త్యాల మనోహర్, దాసరి శ్రీకాంత్, అందే నాని బాబు, కొలుపుల యాదగిరి, బొంగురం శేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న నాయకులు బసవరాజ్

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపాలిటీలో భిక్షాటన చేసే ఓ అభాగ్యుడిని ఆదరించి సపర్యాలు చేయడమే కాకుండా మానవత్వాన్ని చాటుకున్నారు. మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు బసవరాజ్ ఓ భిక్షాటన చేసే వ్యక్తిని ఆదరించి పెద్ద మనసుతో అతనికి పెరిగిన కేశాలను, అపరిశుభ్రంగా మారిన దుస్తువులను తొలగించి స్నానం చేయించడమే కాకుండా కొత్త బట్టలు అందించి స్వయంగా ముస్తాబు చేశారు. నిస్సహాయ స్థితిలో ఉన్న అభాగ్యులను ఆదుకోవాలని సూచిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా ఆయన సేవ మానవతా గుణాన్ని స్థానికులు అభినందించారు.

# రైతులకు న్యాయం చేయాలంటూ ఎంపీకి వినతి



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ పరిధిలోని సర్వే నెంబరు 1తో పాటు జంగంపేట గ్రామం సర్వే నెంబరు 376 రైతులకు న్యాయం చేయాలని కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఎంపీ రఘునందన్ రావును కోరారు. మున్సిపల్ కేంద్రంలో బీజేపీ నిర్వహిస్తున్న సేవా పక్షం కార్యక్రమానికి ఎంపీ విచ్చేసిన సందర్భంగా రైతులు ఎంపీకి వినతి పత్రం సమర్పించారు. తమకు న్యాయం చేయాలని రైతులు ఎంపీని విజ్ఞప్తి చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిన్నారం , జంగంపేట గ్రామాల రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ సమక్షంలో కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరికలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో వీరేష్ , రఘు ,రాములు , వెంకటేష్ , నర్సింలు , గణేష్ , బాబు , విజయ్ , నర్సింలు, లింగమయ్య , రాజు, కుమార్ లు ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో కాషాయ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వారిని సాదరంగా బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జగన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక వసతులపై కలెక్టర్ సమీక్ష



## జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య .

**సంగారెడ్డి మేజిన్ న్యూస్ ప్రతినిధి...**

కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆధ్వర్యంలో తెల్లాపూర్ మునిసిపల్ పరిధి లోని కొల్లూరు 2 బిహెచ్కె కాలనీల్లో మౌలిక వసతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ– కొల్లూరు 2 బిహెచ్కె గృహాలను మోడల్ కాలనీగా తీర్చిదిద్దడం లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి కుటుంబం నిరంతరంగా అన్ని సదుపాయాలు పొందేలా ప్రతి సంబంధిత ప్రతి శాఖ కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. కాలనీలో బస్తీ దవాఖానా లో రాత్రివేళల్లో కూడా అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉండేలా డాక్టర్లు, సిబ్బంది విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వోకి సూచించారు. విద్యార్థుల అవసరాన్ని బట్టి ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించే అవకాశం పరిశీలించాలని కలెక్టర్ డీఈవో కి ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలు ఏర్పాటు తో పాటు , మహిళలు, చిన్నారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బి డబ్ల్యు ఓ నిఆదేశించారు. ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అలాగే, కాలనీల భద్రత దృష్ట్యా పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గృహానికి విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని , విద్యుత్ బిల్లుల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులును ఆదేశించారు. అధికారులు త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరిగేలా చూసి, నీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని కలెక్టర్ సూచించారు. రేషన్ బియ్యం సరఫరా సవ్యంగా జరిగేలా చూడాలని గ్యాస్ ఏజెన్సీలు ప్రతి కుటుంబానికి గ్యాస్ సరఫరాను సవ్యంగా అందించాలని డి సి ఎస్ ఓ కు సూచించారు. కాలనీల్లో బ్యాంకు శాఖలు, పోస్టాఫీసు సేవలు ఏర్పాటు చేయాలని , పోస్టల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నెట్వర్క్ సమస్యలు లేకుండా బిఎస్ఎన్ఎల్ , ఎయిర్టెల్ మొబైల్ టవర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేందుకు రైతు బజారు ఏర్పాటు చేయాలని, కాలనీ అభివృద్ధిలో మున్సిపల్ అధికారులు చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి చలపతి రావు , జిల్లా వైద్య ఆరోగ్య అధికాణి నాగానిర్మల ,జిల్లా సంక్షేమ అధికాణి లలితా కుమారి టి ఎస్ ఆర్ టి సి అధికారులు, జిల్లా సహకార అధికారి, విద్యుత్ శాఖ అధికారులు, రామచంద్రాపురం తహసీల్దార్, జిల్లా పౌరస రఫరాలశాఖ , లీడ్ బ్యాంక్ మేనేజర్ పోస్టల్ శాఖ అధికారులు, జిల్లా విద్యా అధికారి , తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ , పలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి

## అధికారులకు కలెక్టర్ సూచన

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**

లింగంపల్లి గురుకుల విద్యార్థుల భద్రత పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని లింగంపల్లి తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ గురుకుల పాఠశాల, కళాశాలలో పాత డార్మిటరీ బ్లాక్ కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యలను శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యల వివరాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్డిఆర్ఎఫ్ బృందం చేపట్టిన సహాయక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగడే విద్యార్థుల భద్రతకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవనం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత కోసం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సురభి చైతన్యను ఆదేశించారు. విద్యార్థుల తాత్కాలిక వసతికి ఎలాంటి ఇబ్బందుల్లేకుండా అందుబాటులో ఉన్న తరగతి గదులు , హాస్టల్ గదుల్లో వసతి ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. కలెక్టర్ వెంట ఎస్సి కార్పోరేషన్ ఈడి, మండల స్పెలాఫీసర్ రామాచారి, ఎమ్మార్వో గంగాభవాని, ఎంపీడీఓ డాక్టర్ హరినందన్ రావు తదితరులు ఉన్నారు.



# 14 మంది ఉత్తమ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పురస్కారాలు.

**వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం సెప్టెంబర్ 05 ఉపాధ్యాయ దినోత్సవ0 (రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా) ప్రతి సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందిస్తుంది ప్రభుత్వం .అందులో భాగంగా వట్టిపల్లి మండలం నుండి 14 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు లభించినట్లు ఎంఈఓ రంజిత్ పిజిహెచ్ఎం తెలిపినారు. శుక్రవారం అందోల్ జోగిపేట నియోజకవర్గ కేంద్రంలో ఆరోగ్య శాఖ మంత్రి,( సి దామోదర రాజనర్సింహ )చేతుల మీదుగా పురస్కారాలు( అవార్డులు) అందుకున్నారు. వారిలో ఈ రాములు జడ్.పి.హెచ్.ఎస్ వట్టిపల్లి, ప్రిన్సిపాల్ దీన టీజీ ఎంఎస్ అండ్ జెసి, కే లలిత జడ్పిహెచ్ఎస్ ఖాదిరాబాద్, జె సరస్వతి జెడ్పిహెచ్ఎస్ మర్వెల్లి, ఏవి వినయసాగరి జడ్పిహెచ్ఎస్ దేవనూర్, డి లలిత ఎంపీపీ ఎస్ దరఖాస్తు పల్లి, టి రవీందర్ ఎంపీపీ ఎస్ మరువెల్లి ,బి సరస్వతి ఎంపీపీ ఎస్ వట్టిపల్లి ,కే శ్రీరాములు ఎంపీపీ ఎస్ బుడ్డాయిపల్లి ,కె నాగయ్య ఎంపీపీ ఎస్ పోతులబొగుడ, ఎం యాదయ్య ఎంపియుపిఎస్ కేరూర్, బి అనసూయ ఎంపీపీ నిర్జేప్లా, ఏ బాలరాజు ఎంపీపీ ఎస్ బిజిలి పూర్ .ఈ పురస్కారాలు అందజేసిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ఉపాధ్యాయ బృందము, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపినారు. ఉత్తమ సేవలు అందించి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆశిద్దాం. ఈ కార్యక్రమం లో మంత్రివర్యులతోపాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



కొండాపూర్ మేజర్ న్యూస్

పది సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడిందిపేదవారి కల నేడు నెరవేరింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుతూ, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసింది. కొత్తగా రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు ఈనెల నుంచే సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. దీంతో పేదవారి కళ్ళల్లో ఆనందభాష్పాలు కనబడుతున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శివారెడ్డి మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదవారి పక్కన నిలుస్తుంది. రేషన్ కార్డులు ఇచ్చి పేదవారి ఇళ్లలో ఆనందం నింపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకూ చేరుతున్నాయి. ఇది ప్రజా ప్రభుత్వం” అని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పాలనపై విమర్శలుగత 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు పేదవారికి మంజూరు కాలేదని శివారెడ్డి విమర్శించారు. “నాడైనా, నే డైనా పేదవారి అండగా నిలబడేది కాంగ్రెస్ ప్రభుత్వమే. అన్ని వర్గాలకూ న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను అందించే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వనీదే” అని స్పష్టం చేశారు. ప్రజల కృతజ్ఞతలుకొత్తగా కార్డులు పొందిన కుటుంబాలు ఈనెల సన్న బియ్యం అందుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదవారి జీవనంలో వెలుగు నింపబడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభమవడం, పేద కుటుంబాలకు ఊరట కలిగించే పరిణామం. ఈ నిర్ణయం పేదల ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, ప్రభుత్వంపై నమ్మకాన్ని మరింతగా పెంచుతుంది. ముఖ్యంగా, ఆహార భద్రత పథకాలలో నిర్లక్ష్యం , కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజల మనసులో విశ్వాసం నింపుతోంది.

## అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్



నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సుమారు 5000 ఎకరాల పంటను రైతులు తీరంగ నష్టపోయారని మరియు సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా ఆ పరిసర ప్రాంతాల రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారికి వెంటనే ప్రభుత్వం ప్రతి పంటకు ప్రతి ఎకరానికి 15,000 రూపాయల పంట నష్టపరియారాన్ని చెల్లించాలని శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య కి వినతిపత్రం అందజేసిన నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని వరి, పత్తి పెసరు మినుము సోయా తదితర పంటలు సాగు చేసి ఈ వర్షానికి నీట మునిగి రైతులు అప్పుల పాలు అవుతున్నారని వారిని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సీనియర్ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు

## చీకటికి వెలుగునిద్దాం..భవిష్యత్ తరానికి బాటలు వేద్దాం..!

## సంస్థ సభ్యులకు గ్రామస్థుల సన్మానం



జహీరాబాద్, మేజర్ న్యూస్ :

మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెబుతుంది. ఎదిగిన కొద్ది ఒదగమని అర్థం అందులో ఉన్నదని, చీకటిలో దాగి ఉన్న వెలుతురును వెలికితీసి పది మందితో తన సహాయ సహకారాలు అందించినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని డెక్కన్ టోల్ వెస్ ప్రవేట్ లిమిటెడ్ సేఫ్టి మేనేజర్ జి. నాగరాజు, మెంటనేస్ మేనేజర్ ఎం. కోటేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఇంజనీర్ జె. రామక్రిష్ణ, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ. ఎం. కాశీనాథ్ లు అన్నారు. శుక్రవారం నాడు రాయిపల్లి (డి) చౌరస్తా వద్ద గ్రామస్థులు ఏర్పాటు చేసిన ఘన సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం కళాకారుడు అయిదాల సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారిపై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ముందుగా చౌరస్తా లలో రోడ్డుకు ఇరువైల దాటే సమయంలో వాహనాలు లేనప్పుడు దాటాలన్నారు. ప్రాణం చాల విలువైన దని, వేగం కన్న ప్రాణం మిన్న.. ప్రతి ఒక్కరు జాగ్రత్త పాటించాలని సూచించారు. అంతకుముందు గ్రామస్థులు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. డెక్కన్ టోల్ వెస్ ప్రవేట్ లిమిటెడ్ 65వ నెంబర్ జాతీయ రహదారి సంస్థ వారు, డిటిపిఎల్ సంస్థ సహకారంతో రాయిపల్లి (డి) చౌరస్తాలో ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్లు మంచి నిర్ణయమని గ్రామస్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఎ. శేఖర్, డి. రవికుమార్, సంజీవ్, సంజీవరెడ్డి, పెంటయ్య, అనంత్ రామ్, అలెక్స్ జెండర్, సిమోన్, సామెల్, జయరాజు, మౌళనా, నాగేష్, ఎ. నర్సింలు, అశ్వాక్, బంటి, ఎ. సిమోన్, శంకరయ్య పాటిల్, మధు, శాంతికుమార్, బి. పెంటయ్య, వెంకట్ రెడ్డి, నవాబ్, బండరి గోపాల్, రాజు, దిలిప్, ఎనేష్, వసంత్, చింటు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన.




అధికారుల అండదండలతో అక్రమ ఇసుక ఫిల్టర్ నిర్వాకం రెవెన్యూ అధికారులు ధ్వంసం చేసిన కృత్రిమ ఇసుక ఫిల్టర్లు... కంది మేజర్ న్యూస్.. కంది మండలంలోని బ్యాతోల్ గ్రామపంచాయతీ పరిధిలో నక్క వాగు ప్రాంతంలో ఇటీవల ప్రజల్లో తీవ్ర ఆందోళన రేపిన “అధికారుల అండదండలతో అక్రమ ఇసుక ఫిల్టర్” శీర్షికతో వచ్చిన కథనానికి స్పందనగా, రెవెన్యూ అధికారులు శుక్రవారం కఠిన చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ అధికారులు కృత్రిమ ఇసుక ఫిల్టర్లను గుర్తించి, వాటిని సజాగ్రత చర్యల ద్వారా ధ్వంసం చేశారు. గతంలో కూడా అనేకసార్లు ఈ ఇసుక ఫిల్టర్ పనులను నిలిపివేయాలని, జారీ చేసిన నోటీసులు, జరిమానాలు అమలు చేసినా, కొన్ని అప్రమత్త ఇసుక ఫిల్టర్ యజమానులు మళ్లీ అక్రమంగా పనులను ప్రారంభిస్తున్నారని అధికారులు మండిపడ్డారు. రెవెన్యూ శాఖ అధికారులు స్పష్టంగా హెచ్చరించారు“ఇటీవల మళ్లీ ప్రారంభిస్తే, వాల్టా చట్టం మరియు పీడీ యాక్ట్ (పీడీ యాక్ట్) కింద కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. బాధిత ప్రాంతాల్లో పరిస్థితిని స్వయంగా పరిశీలించి, భవిష్యత్తులో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారుల దృఢమైన నిర్ణయం వ్యక్తమైంది. ఈ చర్య ద్వారా ప్రజల ఆరోగ్య భద్రతకు, పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అక్రమ ఇసుక వ్యాపార వ్యతిరేకంగా అధికారుల తీరును స్పష్టం చేశారు.





## 6 కోట్ల 25 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



### హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్

ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ రామచంద్రాపురం డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న థీమ్ పార్క్ పనులకు, ఒక కోటి 7 లక్షల రూపాయలతో కాకతీయ నగర్ కాలనీలో యూజీడీలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రామచంద్రాపురం స్మశాన వాటికలో ఒక కోటి 98 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ మెరుగైన పరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. కాలనీలలో ధ్వంసమైన రహదారుల స్థానంలో నూతన రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. కాలనీలలో ప్రభుత్వ స్థలాలు ఉన్నచోట్ల థీమ్ పార్కులు నిర్మిస్తూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, రాజు, రాజేష్, జిహెచ్ఎంసి ఈ ఈ సురేష్, డిఈ కృష్ణ వేణి, సీనియర్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్

## మరింత పారదర్శకంగా అమలు

## ఒక్క కాల్‌తో... ఫిర్యాదు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**
ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అలాగె లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి వడివడిగా నిర్మాణాలు జరగాలని అధికారులను ఆదేశించారు. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందేనని, దీనిలో భాగంగా నిర్మాణలకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ఈ క్రమంలో ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించారన్నారు. దీనికి 1800 599 5991 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారని ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్ కి లబ్ధిదారులు, సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు. అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటోలను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించిదన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటికలను నెరవేర్చుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.



# బావిలో దూకి యువకుడు ఆత్మహత్య

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



మండల పరిధిలోని మూసాపేట గ్రామంలో బావిలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది స్థానిక ఎస్సై ఎస్ఐ.ప్రవీణ్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మూసాపేట గ్రామానికి చెందిన బైకాని దేవయ్యకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె ఉన్నారు. ఇందులో చిన్నవాడైన బైకాని గంగమేశ్వర్కు గత కొన్నేళ్ల క్రింతం టేక్మాల్ మండలం హసన్మహ్మద్పల్లికి చెందిన మానసతో వివాహం జరిగింది. గంగమేశ్వర్ అత్తగారింటికి ఇల్లరికం వెళ్లాడు. గత మూడు నెలల క్రింతం కుటుంబ కలహాల నేపథ్యంలో మానస ఊరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో గంగమేశ్వర్పై కేసు నమోదు కాగా అతడు జైలుకు వెళ్లాడు. ఇటీవలే జైలు నుండి ముసాపేటకు వచ్చాడు శుక్రవారం కోర్టుకు హాజరుకావాల్సి ఉండగా, గురువారం సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబీకులు వెతుకుతుండగా గ్రామశివారులోని బావిలో గంగమేశ్వర్ మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట లోని హాసిని గాయత్రి ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం విజయవంతమైంది .. హైదరాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చిన మహిళ వైద్యులు సీత గరిమెళ్ళ.. కె శ్వేత లు ప్రత్యేకంగా దాదాపు 35 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.. హాసిని గాయత్రి ఆసుపత్రిలో ఎవరైనా మహిళ కాన్పు చేయించుకుంటే ఆడపిల్ల పుడితే ఉచితంగా ఎలాంటి రుసుము లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు శంకర్ రాథోడ్.. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భూములు కోల్పోతున్న రైతులు

## శివన్న గూడెం మాజీ సర్పంచ్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు వినోద్ నాయక్

**కొండాపూర్ మేజర్ న్యూస్**



ఎన్నిసార్లు అలైన్మెంట్ మార్చిన పేదల భూములకే ఎసరు గతంలో గిర్మాపూర్ తెర్పోల్ కొండాపూర్ మందాపూర్ కోనాపూర్ మీదుగా రోడ్డుకు సంబ ంధిం చిన అలైన్మెంట్ ఉండేది. ప్రస్తుతం గిర్మాపూర్ తొగర్ పల్లి అలియాబాద్ మారేపల్లి గోటిల గుట్ట గంగారం శివన్న గూడెం మీదుగా అలైన్మెంట్ మార్చారు. ఎన్నిసార్లు అలైన్మెంట్ మార్చిన కొం డాపూర్ మండలంలో వెంచర్ ఏర్పాటుచేసిన ఏ ఒక్క వెంచర్ల భూమి కూడా ట్రిబుల్ ఆర్ రోడ్ లో పోవడం లేదు కేవలం రైతులను టార్గెట్ చేసి రోడ్డు అలైన్మెంట్ ను మార్చుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పేద రైతుల పట్ల ప్రభుత్వాలకు ఎంత ప్రేమ ఉందో మార్పులను బట్టి చూస్తే తెలుస్తుందని శివన్న గూడెం మాజీ సర్పంచ్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు వినోద్ నాయక్ తెలిపారు. భూములు కోల్పోయిన రైతు కుటుంబాలు రోడ్డు పైన పడతాయని తెలియజేసినారు. పేద రైతులకు న్యాయం చేయాలని గిర్మాపూర్, అలియాబాద్, మారేపల్లి మాచపల్లి గంగారం రాంపూర్ తాండ, శివన్న గూడెం , గ్రామాల పేద రైతులు ఈ ఈ భూములపై జీవనాధారం కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ భూమిలో రోడ్డు వస్తున్నందున భూములు కోల్పోతే వాళ్ల జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# శిథిలావస్థలో పాఠశాల రేకుల షెడ్డు

**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని మంగంపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి, ఏడవ తరగతులు ఇటీవల కురిసిన వర్షాలకు రేకుల షెడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన శిథిలావస్థకు చేరిన తరగతి గదులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలల్లో అక్కడక్కడ లీకేజీలు ఉన్నమాట వాస్తవమన్నారు. వాటి మరమ్మతులకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.



# సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తాం

**నర్సాపూర్ మేజర్ న్యూస్**
తన గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఎంచుకొని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్లు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ తన సొంత నిధులతో గ్రామ ప్రజల కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయగా వృద్ధులకు చేతి కర్రలు అందజేశారు ఈ కార్యక్రమానికి హాజరైన సుహాసిని రెడ్డి, ఆంజనేయులు గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు లేక ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని గ్రహించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుందన్నారు. అంతేగాక సామాజిక సేవలో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్ గ్రామంలోని వృద్ధులందరికీ చేతి కర్రలు అందించడం ఎంతో సంతోషకరమన్నారు. అదేవిధంగా గ్రామంలో రోడ్లు మురికి కాలువలు సొంతంగా శుభ్రపరచడం చేశాడని అన్నారు. గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న గ్రామ మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవ అవార్డు గ్రహీత బండారు గంగాధర్, సుధీర్ కుమార్ గౌడ్, సాయి గౌడ్, రవి యాదవ్, ఆంజనేయులు, దాడిగా నరేష్, మహేష్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కార్యకర్త ప్రజలతో సేవాభావంతో

# ముందుకు వెళ్లాలి

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**జిన్నారం మేజర్ న్యూస్:**
ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారంలో సేవా భావంతో ముందుకు వెళ్లాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం జిన్నారం మున్సిపల్ సమీపంలోని ఎన్ఎస్ఆర్ గార్డెన్ లో సేవాపక్షం కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్షం కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రజలకు అవసరమైన సమస్యలను పరిష్కరించడంలో సేవాభావంతో ముందుండాలన్నారు. ఈ నెల 17వ తేదీన నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా చేపట్టనున్న రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు సేవా భావంతో భాగస్వాములై స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణులు ఎంపీని ఘనంగా సన్మానించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పార్టీ సీనియర్ నాయకులు దోమడుగు రమేష్ కుటుంబ సభ్యులను ఎంపీ స్వయంగా నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం జిన్నారంలో మత ఘర్షణలో జైలుకెళ్లి వచ్చిన గ్రామస్తులను ఎంపీ పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాపరెడ్డి , నాయకులు ఎడ్ల రమేష్ , రాజిరెడ్డి , ఐలేష్ , గోవర్ధన్ రెడ్డి , రాజు , అశోక్ కుమార్ , శక్తి కేంద్ర ఇన్చార్జులు , బూత్ అధ్యక్షులు , పార్టీ కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర శుక్రవారం న్యాయవాదులతో ఈ నెల 13 వ తేదిన జాతీయ లోక్ అదాలత్ సందర్భం గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు న్యాయమూర్తి గారు మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. మరియు న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్ నీ విజయవంతం చేయాలనీ, కక్షి దారులకు పెద్ద మొత్త లో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి.భవాని చంద్ర గారు ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి.సౌజన్య గారు,బార్ ప్రెసిడెంట్ శ్రీ.విష్ణు వర్ధన్ రెడ్డి గారు,సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## తూప్రాన్ మోర్ సూపర్ మార్కెట్ జరిమానా

**తూప్రాన్ : మేజర్ న్యూస్**
తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని మోర్ సూపర్ మార్కెట్ యజమానికి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు 5 వేల రూపాయలు జరిమానా విధించారు, మున్సిపాలిటీ అనుమతి లేకుండా సూపర్ మార్కెట్ ముందున్న చెట్టు కొమ్మలను నలికేసినందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా మొక్కలను పెంచాలని కృషి చేస్తుంటే కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా చెట్లను నరికేస్తున్న వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ దుర్గయ్య, శానిటేషన్ మధు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు

### కోహిర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ భవనంలో త్వరలో కోర్సులు కలెక్టర్ పి. ప్రావిణ్య



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నీతం డైరెక్టర్ వెంకటరమణ లు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ , కోహిర్ భవనాన్ని సందర్శించారు. గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తక్షణమే వారం రోజుల్లో శుభ్రపరచి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారుఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ–త్రాగునీరు, విద్యుత్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి భవనాన్ని విద్యా, శిక్షణా కేంద్రంగా మార్చాలని సూచించారు. భవనాన్ని వినియోగంలోకి తెచ్చి, స్కిల్ డెవలప్మెంట్ లో , హాస్పిటల్ మేనేజ్మెంట్, హెూటల్ మేనేజ్మెంట్, ప్రోగ్రాంలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పూర్తి కాలం కోర్సులు కాకుండా, సర్టిఫికేషన్ , షార్ట్టర్మ్ కోర్సులు ప్రారంభించడం ద్వారా యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చున్నారు. ఈ భవనంలో హెూటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులు ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు ,బేకరీ ఐటమ్ తయారీ శిక్షణ అందే విధంగా ప్రోగ్రాంలు ప్రారంభించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు రూపొందించాలని సూచించారు. ఈ సందర్భనలో నీతం డైరెక్టర్ వెంకటరమణ, ఈ డి ఎస్సి కార్పోరేషన్ రామాచారి , జిల్లా ఉపాదికలనాధికారి అనిల్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ తుల్జా నాయక్ జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .





# పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్న రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి

**స్వంత ఇంటి కల నెరవేర్చడానికే ఇందిరమ్మ ఇళ్లు....**
**లక్ష్యంతో విద్యార్థులు చదవాలి......**
**బతుకమ్మ గార్డు పూర్తి చేయాలి.....**
**ఎల్లమ్మ చెరువుకు ప్రత్యేక పూజలు....**
**గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి.....**
**గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఘనంగా సన్మానం.....**
**మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం.....**



**సిద్ధిపేట ప్రతినిధి/ హుస్నాబాద్, మేజర్ న్యూస్.....**

హుస్నాబాద్ మండలం తోటపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారుల నూతన గృహ ప్రవేశం లో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం రోజున రాష్ట్ర రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంబించారు.అనంతరం అక్కన్నపేట మండల పరిధిలోని మంచి నీళ్ళ బండ నుండి యాటకార్ల పల్లి వరకు 1 కోటి 72 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం శంకుస్థాపన చేశారు. మంచినీళ్ళ బండలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి గ్రామ పంచాయతీ కార్యదర్శి నీ శాలువాతో ఘనంగా సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.మల్లం పల్లి నుండి తాళ్ళ తాండా వరకు 2 కోట్ల 40 లక్షల నిధులతో బీటీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు.పి డబ్ల్యూ డి రోడ్డు నుండి చౌటపల్లి మీదుగా మల్లం పల్లి వరకు కోటి రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బోడిగే పల్లి లో ఏంజీఎన్ఆర్ఈజీఎస్ కింద 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారు.భారీ వర్షాలతో పూర్తిగా నిండిన ఎల్లమ్మ చెరువు కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బతుకమ్మ పండుగ వరకు బతుకమ్మ గార్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో పేదల ఇంటి కల నెరవేర్చడానికి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని కోరారు.ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వన మహోత్సవంలో బాగంగా పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో మొక్కను నాటారు.నూతనంగా ఏర్పడిన శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో ముచ్చటించారు. కాలేజీ లో మొదటి సంవత్సరం చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర నలుమూలల నుండి కాలేజీలో చేరడంతో హర్షం వ్యక్తం చేశారు.కాలేజీలో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలని సూచించారు.30 ఎకరాల్లో హుస్నాబాద్ శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ సొంత భవనాలు నిర్మిస్తామని అన్నారు.విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని బాగా చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి,ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,వైస్ చైర్మన్ చందు తో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# నీటి ప్రవాహం తగ్గే వరకు మానిటర్ చేయాలి......

## జిల్లా కలెక్టర్ .....హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి / కోహెడ, మేజర్ న్యూస్........**

ఈ నెల 11 న కురిసిన వర్షానికి కోహెడ నుండి నారాయణ పూర్ వెళ్ళే రోడ్ లో- లెవెల్ వంతెన పైన నుండి నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ప్రాంతం మరియు నారాయణపూర్ నుండి విజయ నగర్ కాలని వెళ్ళే రోడ్ వెంబడి ఎల్లమ్మ వాగు పైన చెక్ డ్యామ్ మరియు లో- లెవెల్ వంతెన పైన నుండి నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తున్న ప్రాంతాలను శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వంతెనలను నీటి ప్రవాహం తగ్గే వరకు మానిటర్ చెయ్యాలని తహసిల్దార్ ను ఆదేశించారు. నీటి ఉధృతి తగ్గే వరకు రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు సూచించారు. ఎవరు కూడా వాగు దాటే ప్రయత్నం చేయవద్దని అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రజలకు తెలిపారు. పాఠశాల మైదానం లో నీరు నిలుస్తున్నట్లు గ్రామస్తులు తెలపగా నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.



# రైతంగ సాయుధ పోరాట చరిత్రని బిజెపి,వక్రీకరిస్తుంది.....

## -సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్....

**మద్దూరు/ధూల్మిట్ట,మేజర్ న్యూస్....**



సాయుధ పోరాట స్మృతి చిహ్నాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, తెలంగాణ రైతంగ సాయుధ పోరాట చరిత్రని బిజెపి పార్టీ వక్రీకరిస్తుందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మద్దూరు మండలంలోని వీర బైరాన్ పల్లి గ్రామంలో 118 మంది అమరవీరులైన బురుజు, స్తూపం వద్ద పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బురుజు వద్ద ఏర్పాటుచేసిన జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంద పవన్ పాల్గొని మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 11న ప్రారంభమైన వార్షికోత్సవాలు 17 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీర బైరాన్ పల్లి లాంటి పోరాట ఘట్టాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ అమరవీరుల కుటుంబాలకు న్యాయం చేసేంతవరకు సిపిఐ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఏ చరిత్ర లేని బిజెపి సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తుందని మండిపడ్డారు. గుండ్రంపల్లి, బైరాన్ పల్లి, కూటిగల్ లాంటి ఖిల్లాలను గుర్తిస్తూ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. నాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి 4500 మంది కమ్యూనిస్టులు రక్త తర్పణం చేసి 10 లక్షలు ఎకరాలు భూములను పేదలకు పంచిన ఘనమైన చరిత్ర సిపిఐ పార్టీకి దక్కిందని వారన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనుకుంట్ల శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, యెడల వనేశ్, కిష్టపురం లక్ష్మణ్, కొమ్ముల భాస్కర్, జెరిపోతుల జనార్దన్, ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, కత్తుల భాస్కర్ రెడ్డి, వలబోజు నర్సింహా చారి, సంగెం మధు, రామగళ్ల నరేష్, నంగి కనకయ్య, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, కర్నాల చంద్రం, పిట్ల మల్లేశం, బేక్కంటి సంపత్, వేల్పుల ప్రసన్నకుమార్, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి సుధాకర్, నంగి సత్తయ్య, మాడిశెట్టి శ్రీధర్, కడుదూరి పుల్లారెడ్డి, మనెపల్లి కిష్టయ్య, ఎండి.యాసీన్, బూర సీతారాములు, చేర్యాల స్వామి దాసు, బింగి పోచయ్య, ఆత్మకూరి హరికృష్ణ, పాకనాటి పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏచూరి ప్రథమ వర్ధంతి

**కొండపాక మేజర్ న్యూస్....**

సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం పి కామ్రేడ్ సీతారామయ్య చూరి ప్రథమ వర్ధంతిని కొండపాక మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ మౌలిక విలువైన న్యాయ సమానత్వం పై ఆర్ఎస్ఎస్ కేంద్ర బిజెపి సర్కార్ పై తీవ్రమైన దాడి చేస్తున్న తరుణంలో ఎదిరించి పోరాడిన శక్తులను ఐక్యపరచి ముందుకు తీసుకుపోయిన ఘనత సీతారాము కృషి ఎంతో ఉందని వారు కూడా ఆదారు రాజకీయ విభాగమైన బిజెపి అధికారాన్ని రాజ్య వ్యవస్థను ఉపయోగించుకునే మరింత వినాశకరమైన దాడులు చేస్తున్న అన్నారు వారసత్వాన్ని కాపాడుకోవడంలో మన దేశ కర్తవ్యం గా భావించి ఆయన ముందుండి ఎదిరించారన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సిఐటియు నాయకులు కొమురవెల్లి కనకయ్య అంజయ్య రవి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

